వారం

ఉత్తరాలు వ్రాయగా వ్రాయగా వెళ్ళక తప్పిందికాదు చివరకు గోపీకి తన అత్తవారింటికి. నాలుగయిదు రోజు లెలాగో గడిపి వద్దామని ప్రయాణం కట్టాడు. అత్తవారింట్లో మర్యాదలు సక్రమంగానే జరిగినయి.

రెండుపూటలు కాఫీ ఫలహారాలతో ఆహ్లాదకరంగా అయిదు రోజులు గడిచినయి అసలు గోపీ సెలవలకు తనవూరు రాగానే శ్రీమతిని పంపించవలసిందని మామగారిని కోరేడు. గోపి మామగారు పూర్వాచార పరాయణుడు. ప్రతి విషయంలో పంచాంగాన్ని పరిష్కరగా స్వీకరిస్తాడు ఆయన యేవో సాకులు చెప్పి ఇప్పుడు కూతురుని పంపడానికి వీలు లేదు, గోపినే వచ్చి పదిరోజులుండి పొమ్మని జవాబు వ్రాసేడు.

ఆరో రోజున మామగారితో తన తిరుగు ప్రయాణం ప్రస్తావన తెత్తాడు.

"నేనింక వెళ్తాను. మీ అమ్మాయిని పంపించండి నే కాలేజీకి వెళ్ళేటప్పుడు దించి వెడతాను" అని అన్నాడు.

"అదేమిటోయి, వచ్చి నాలుగు రోజులన్నా కాలేదు, అప్పుడే పోతానంటావు? మేము మాత్రము యెప్పుడూ ఇక్కడే ఉండమంటామా? యేదో సెలవులకు వచ్చావు, ఈ పది రోజులు ఉండి పోగూడదా?" అని ప్రశ్నించాడు.

"లేదండీ? ఇంకా నాకు చాలా పనులున్నయి. రేపు తప్పకుండా వెళ్లాల్సిందే" అని చెప్పాడు గోపీ మామగారితో.

మామకు గోపీ మూర్ఖపు పట్టుకు కొంచెం కష్టము వేసిన మాట నిజం తన మామగారు యేవో మూఢాభిప్రాయాలు పెట్టుకొని కూతురిని పంపడానికిది సమయంకాదని చెప్పినందుకు గోపీకి కొద్దిగా తన మామగారిమీద కోపం వచ్చిన మాట గూడా నిజమే.

"సరే అలాగే రేపు వెళుదుగానిలే వోయి!" అన్నాడు మామగారు.

తిథి వర్జ్యాలదోషాలు చూసుకునే ప్రయాణమైనా తిప్పలు తప్పడంలేదు మరిదోషం ఎందులో ఉన్నట్టు?

"మీ కూతురిని గూడా పంపించాలి" అన్నాడు గోపీ.

"అదెందుకోయి ఈ పది రోజుల భాగ్యానికి. నీవెలాగో వచ్చావు. చూసేవు తరువాత మంచి రోజు చూసి అమ్మాయిని పంపిస్తాములే" అన్నాడు మామగారు.

గోపీ మనసులో కించబడ్డాడు.

తన భార్యకే సూటిగా చెప్పేసేడు, "నీవెలాగయినా రావలసిందే" అని ఆమె చాలాసేపు చెప్పిచూసింది, తన తల్లిదండ్రులకప్పుడు తనని పంపించటము యిష్టంలేదని ముఖ్య కారణం తను క్రొత్తగా కాపురానికి రావడానికవి మంచిరోజులు కావని అత్తగారే కాకుండా ఇంకా యిద్దరు ముగ్గురు పెత్తనదారులు కూడా చెప్పి చూసేరు.

"అబ్బాయి ఇప్పుడమ్మాయిని పంపటమేం బాగుండదు అత్తవారింటికి క్రొత్తగా కాపురానికి వెళ్ళేటప్పుడు అశుభమూ శుభమూ చూసి మరీ పంపించాలని"

ససేమిరా గోపీ తన భార్య తనతో బయలుదేరాల్సిందే నన్నాడు. ఆరోజు సాయంకాలమే ప్రయాణం కావాలన్నాడు భార్యతో. ఆమెకు కూడా తల్లిదండ్రుల కిష్టము లేకుండా భర్తతో రావడానికి సుతరామూ ఇష్టంలేదు. కాని తను ప్రవేశించబోయే క్రొత్త జీవన ప్రారంభంలోనే భర్తకెదురాడడానికి ఆమె సాహసించలేదు.

ప్రయాణ ప్రయత్నాలు పూర్తి అయినయి మామగారు ఇంక ఎలాగూ ఆగడు అని పోనీ వర్జ్యమన్నా లేకుండా చూద్దాము ప్రయాణం సమయాని కనుకొని బండికి ఇంకో గంట వుందనగా పంచాంగం తిరగేసేడు. సరిగా రైలు బయలుదేరే వేళకు వర్జ్యంవుంది.

"అబ్బాయి యేదో పెద్దవాడిని చెవుతున్నాను. విను. ఈపూట వర్జ్యముంది ఈ పూటకు ప్రయాణమాపి రేపు వుదయం బయల్దేరుదుగాని" అని అన్నాడు.

"వర్జ్యం గిర్జ్యం. వర్జ్యమేమిటీ సింగినాదం"

"పట్టింపులేని వాళ్లకి వర్జ్యమొక అడ్డుగాదు యెన్ని సార్లు రైలు ప్రయాణం చేసేమో. ప్రతిదఫా పంచాంగం చూసే ప్రయాణం చేస్తున్నామా? రైళ్లు రోజూ నడుస్తూనే వుంటయి గదా? రోజూ ఎప్పుడో ఒకప్పుడు వర్జ్యం వుంటూనే వుంటుందిగదా? ప్రయాణం చేసే వాళ్లు చేస్తూనే వున్నారు వాళ్లు శుభ్రంగా గమ్యస్థానం చేరుకొంటూనే వున్నారు. వర్జ్యంలో బయలుదేరిన రైళ్లన్నీ పడిపోతున్నయ్యా? ఒకవేళ రైలుపడిన మన ప్రారబ్దమే కాని వర్జ్య ప్రభావం కాదు. మాకేం భయంలేదు మళ్లీ రేపు చాలా పనులున్నయి ఈ పూటే వెళ్లనియ్యండి" అని చిన్న ఉపన్యాసం దంచాడు గోపీ

అత్తగారు, మామగారూ అనేక విధాల చెప్పి చూసేరు కాని గోపీ తన ప్రయాణం సాగిపోవాల్సిందే నన్నాడు.

జట్కాబండిలో గోపీ భార్యతో స్టేషను చేరుకున్నాడు. స్టేషను చేరగానే తెలిసింది బండి రెండు గంటలు లేటు అని. అంటే సాయంకాలమయిదింటికి కాని రైలు ఆ వూరికి చేరుకోదు.

గోపీ భార్య అంది "చూసేరా, వర్జ్యం వేళ మనం బయలుదేరిన ఫలితం"

"పిచ్చి అభిప్రాయాలు వదలిపెట్టు రైళ్లు ఎన్నిసార్లు ఆలస్యంగారావడంలే? దాంట్లో ఈ రోజొకటి ఇప్పుడు ముంచుకు పోయిందేంలేదులే" అన్నాడు గోపీ.

మెరిల్ | బుష్

చాలామంచి డ్రై బ్యాటరీ రేడియో! | బ్రిటన్స్ బెస్టుకరెంటు & డ్రైబ్యాటరీ రేడియో!

డిస్ట్రిబ్యూటర్లు:

నారాయణ్ రేడియో స్టోర్సు

ప్రకాశం రోడ్డు, గవర్నరుపేట, బెజవాడ 2.

ఎవరెడి బ్యాటరీలు నమ్మకమైనవి ఎల్లప్పుడును దొరకును.

వర్జ్యం

"శ్రీరాగి"

కాని గోపీ మనసులో యేదో ఒకమూల కొంచెం అనుమానముంది. వర్జ్యం సంగతి ఎత్తకే కూడదు. ఎత్తితే అనుమానం అనుమానమేగదా. "అందుకు తగినట్లు అప్పుడే సూచనలు ఆరంభ మయినయి. కాని అప్పుడు మామగారింటికి తిరిగిపోతే తన ప్రతిష్ఠకు భంగం కాదూ! అక్కడికి భార్య జానకి అననే అంది-"యేమండీ, ఇప్పుడే నా యింటికి పోదాం పదండి ఈ రైలు ఎప్పుడు వస్తుందో ఏమో, మనం తెనాలి చేరుకొనే టప్పటికి యే రాత్రవుతుందో! ఎందుకొచ్చిన అవస్థ ఇది" అని.

కాని గోపి భార్య సలహాను త్రోసిపుచ్చాడు.

రెండు గంటలు లేటు అన్న రైలు స్టేషను రావటానికి మూడుగంటలు పట్టింది. తలుపులు పట్టుకొని వ్రేళ్లాడుతున్నారు జనం. మామూలుగా కొద్ది ఖాళీగానే వుంటుండేది రైలు మూడుగంటలు లేటు అవటంతో గంటలు గంటలు ఆలస్యంగా రైలుకు బయలుదేరిన వాళ్లుకూడా రైలు అందుకోటంతో రైల్లో ఒత్తిడి ఎక్కువయింది

రెండుగంటలు లేటు అనటంతో మామూలుగా తెరిచే బుక్కింగు ఆఫీసుకూడా తెరవలేదు. తీరా ప్రక్క స్టేషనులోకి రైలు వచ్చింది అనే వార్త చేరేటప్పటికి స్టేషనుమాస్టరు 'బుకింగుస్టాపు' అనే బోర్డు తగిలించాడు గోడమీద. అది చూడగానే గోపీ అనుమానం ప్రబలమయింది స్టేషనుకొచ్చిన ప్రయాణీకులందరూ నిస్పృహతో రైళ్లను తిట్టుకుంటూ ఇళ్లకు చేరుకుంటున్నారు.

గోపీ సంధిగ్ధావస్థలో పడ్డాడు. ఇప్పుడు ఇంటికి తిరిగి పోవడమా? లేక ప్రయాణం సాగించడమా? ప్రయాణం సాగించటానికి టిక్కెట్లెలా వస్తయి? టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేయటం గోపీకి అలవాటు లేదు. అందులో పోనీ ఈసారికలాగయినా ధైర్యం చేద్దామా అంటే, తానొక్కడే గాదు. కూడా శ్రీమతి గూడా వుందె. ప్లాటుఫారంమీద పచార్లు చేస్తున్నాడు యేమీ ఆలోచన తేలక. టిక్కెట్టు కలెక్టరు కూడావుడిగా డ్యూటీకివస్తూ కనుపించాడు.

మెల్లిగా టిక్కెట్టుకలెక్టరు దగ్గరికిచేరాడు.

"గుడీవెనింగుసార్" అన్నాడు టిక్కెట్టు కలెక్టరుతో.

"గుడీవెనింగ్" అని 'వాట్ ఈస్ ది మాటర్' అని ప్రశ్నించాడు గోపీని టిక్కెట్టు కలెక్టరు"

"యేం లేదండీ ప్రత్యేకంగా మా కోసమే ఈ రోజున బుక్కింగుస్టాప్ చేసి వట్టున్నారు."

'లేదండీ ట్రెయిన్లో రష్ ఎక్కువగా వుంది. అందుకే బుక్కింగు స్టాపు చేయమని ఆర్డరొచ్చింది.'

'సరేలాగండి. నేను అర్జంటుగా తెనాలి వెళ్లాలి. ఎలాగయినా రెండు ఇంటరు టిక్కెట్లిప్పించండి!"

"బుక్కింగుస్టాప్ చేయమని ఆర్డరు వచ్చిన తర్వాత టిక్కెట్లు ఇష్యూచేస్తే మాటొస్తుందండి. క్షమించండి"

"మీరలాగంటే యెట్లాగండీ. ఎట్లాగయినా ఏదో ఒకటి దారి చూడండి"

"పోనీ గార్డుతో చెప్పమంటారా! తెనాలిలో దిగేదాకా కనిపెట్టి ఉండమని"

"నాకు టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేయటం తగని భయము గార్డొకడో వుంటాడు. మధ్య దారిలో ఎవరు టిక్కెట్టడిగినా అసహ్యంగా ఉంటుంది"

"మరింకేం చెయ్యమంటారు? ఈ పూటకు ప్రయాణం మానుకోండి"

"ఈపూటే వెళ్లాలని కదండీ ఈ ప్రయత్నమంతా. ఏదో చూడండి" అని ప్రాధేయపడ్డాడు గోపీ.

రెండు రూపాయల నోటు టిక్కెట్టు కలెక్టరు చేతిలో పడిన తర్వాత, అతను

(38-వ పేజీ చూడండి)

భార్యను ట్రంకుపెట్టిమీద కూర్చోబెట్టి తాను నిలబడ్డాడు.

వారం వర్జ్యం

(17-వ పేజీ తరువాయి)

రెండు టిక్కెట్లకు ఇంటరుక్లాసుకి వేరే ప్యాకు రాసియిచ్చాడు. అప్పటికి గండం గడిచి బయట పడ్డామని సంతోషించాడు గోపీ.

ఇంతలో రైలు వచ్చింది. జనం కిటకిట లాడుతున్నారు. పెట్టెలో సామానుతోను, శ్రీమతితోను ఇంటరు క్లాసులో ఎక్కేటప్పటికి నానా అవస్థ అయింది తను తొడుక్కొన్న క్రొత్తప్యాంటు కాస్తా, ఆ ఒత్తిడిలో బాగా నలిగిపోయింది ఎలాగయితేనేం ఒక చిన్న ఇంటరు కంపార్టుమెంటులో ఎక్కారు. ఆ కంపార్టుమెంటులో పదిమంది పైన ఉన్నారు జనం తన ట్రంకు పెట్టె సీట్లమధ్య ఖాళీజాగాలో పెట్టి దాని మీద భార్యను కూర్చోబెట్టాడు, ఒక ట్రంకు పెట్టె ఒక బెడ్డింగు, ఒక పెద్ద మరచెంబు గోపీ సామానులు. ఇక్కడ మరచెంబును గురించి కొద్దిగా చెప్పాలి. అది మంచి కంచుతో చేయబడ్డది. మూడు శేర్ల నీరు పట్టేటంత పెద్దది గోపీ అత్తవారు ఇరవై రూపాయల ఖర్చుతో కొన్నారు. కంచు తెల్లగా, నిగనిగా మెరుస్తున్నది చూపరుల దృష్టిని తేలికగా ఆకర్షిస్తుంది. క్రొత్త నమూనా ననుసరించి చేయబడింది గోపీ భార్య జానకి తన ప్రయాణంలో తోడుగా వుంటుందని తెచ్చుకొంది

గోపీకి కూర్చోనేందుకు చోటు లేదు. రైలు ప్రక్క స్టేషను చేరేదాకా నిలువు తేరం మీద ఉన్నాడు. ప్రక్క స్టేషనులో ఇద్దరు ప్రయాణీకులు దిగారు. వారి చోట్లో కూలబడ్డాడు. గోపీ ప్రక్కనే ఒక సూటు వాలా కూర్చొన్నాడు. అతని ఆకారం చూస్తే టాక్టీవ్‌గా ఉండి చదువుకొన్న వాడిలాగా, పెద్దమనిషిలాగా కనపడ్డాడు. గోపీ, జానకి పెట్టెలో ఎక్కినప్పటినుంచీ, ఆ పెద్దమనిషి దృష్టి మరచెంబుమీదే ఉంది. అడపాతడపా మరచెంబువంక తనచూపులు పోనిస్తున్నాడు.

గోపీ ఆ పెద్దమనిషి చూపులను గమనించలేదు. తన ధోరణిలో తనువున్నాడు. బండి తన వూళ్లో బయలుదేరటమే ఆరు గంటలకు బయలుదేరింది. తన వూరు అయిదు గంటలు ప్రయాణం చేస్తే గాని రాదు. అంటే యింటికి చేరేటప్పటికియే పన్నెండు గంటలో అవుతుంది. అదీ ఈ మధ్య యేమీ అవాంతరం కలగకపోతే.

ప్రయాణీకులు ఎవరి పనులలో వారున్నారు. చిన్న చిన్న స్టేషనులలో రైలు ఆగుతూ, పోతూ ఉన్నది.

ఇందాక చెప్పిన పెద్దమనిషి గోపీతో మధ్య మధ్య మాట్లాడుతూ కొద్దికొద్దిగా పరిచయం చేసుకున్నాడు. ఊరూ, పేరూ, వృత్తీ, అన్నీ కనుక్కొన్నాడు.

చినగంజాం కొబోలు వచ్చింది. అక్కడ రైలు ఇంజను నీరు పోసుకోటానికి వాటర్ టాంకు దగ్గరికి పోయింది. గోపీ కూర్చున్న పెట్టె రైలు చివరది.

గోపీ తన భావనా ప్రపంచములో నుంచి ఒక్కసారిగా ఉలిక్కిపడి మామూలు ప్రపంచములోకి వచ్చాడు. దానికి కారణం గోపీకి ప్రక్కనున్న పెద్దమనిషి.

"ఏమండి, కాస్త మీ మరచెంబు ఇస్తారూ, ఇంజను దగ్గరకెళ్లి వేడినీళ్లు పట్టుకొస్తాను" అని వినయంగా గోపీవైపు చూసి అడిగాడు.

చెప్పటం మరిచాను మరచెంబు ఉన్నది గోపీ భార్య జానకి కూర్చొన్న పెట్టెమీద ఆమె ఇప్పుడే తలుపు తీసుకొని లెట్రినులోకి వెళ్లింది

"అలాగేనండి" అని గోపీ మరచెంబు మూత తీయబోయినాడు మూతతీసి ఉత్త మరచెంబు ఇద్దామని. "ఎందుకండీ మూత తీయటం? ఇప్పుడు తీసుకురానా? మూతతోగూడా ఇలాఇవ్వండి" అన్నాడు.

గోపీ మూత బెట్టి మరచెంబు పెద్దమనిషి చేతి కందిచ్చాడు గోపీలో *humanity* చచ్చిపోలేదింకా అందుకే, మరచెంబు అడగగానే చేతి కందిచ్చాడు.

అయినా ఇప్పుడే నీళ్లు తీసుకొచ్చుకొని ఇస్తానంటే ఎవరు మాత్రం ఇవ్వకుండా ఎలా ఉంటారు? అందులో అవతల అడిగే మనిషి సూటు బూటు వేసుకొని పెద్దమనిషి లాగున్నాడు.

పెద్దమనిషి మరచెంబు తీసుకొని ఇంజను వేపు చరచరా నడిచిపోయినాడు. గోపీ ఉన్న పెట్టెకు ఇంజనుకు మధ్య చాలా దూరముంది.

అయిదు నిమిషాలు గడిచినయి జానకి లెట్రిను తలుపు తీసుకొని తన స్థానానికి చేరుకొంది మరచెంబు లేదు భర్తనడిగింది మరచెంబు ఏంచేశారని తన ప్రక్కనున్న ఆయన వేడినీళ్లు తెచ్చుకోటానికి ఇంజను దగ్గరకు తీసుకొని వెళ్లాడని చెప్పాడు. ఆమె అప్పుడే అనుమానించింది

పది నిమిషాలయింది. ఇంజను నీరుపోసుకొని వచ్చింది రైలు కదలడానికి గార్డు విజిలు వేశాడు. పెద్దమనిషి అయిపులేడు. గోపీ ఇంజనువేపు చూసాడు ఎవ్వరూ కనపడలేదు మరచెంబు పట్టుకొని. ఇంతలో రైలు కదలనే కదిలింది.

గోపీకి ఆశ్చర్యంవేసింది. మరచెంబు తీసుకొని వెళ్లిన పెద్దమనిషి యేడీ? రైలుకదిలినా ఇంకా పెట్టెలోకి రాకుండా యేం చేస్తున్నాడు? అసలు యే పెట్టెలోనన్నా యెక్కాడా లేదా?

కొద్దిగా అనుమానం తగిలింది మరచెంబుతో పెద్దమనిషి పలాయనం చిత్తగించాడేమోనని.

ప్రక్క ప్రయాణీకులను ప్రశ్నించాడు పెద్దమనిషి సామానులు పెట్టెలో ఏమన్నా వున్నయ్యా అని. ఎవరూ జవాబు చెప్పలేక పోయినారు ఆయన తాలూకు సామానులేమైనా పెట్టెలో ఉన్నయ్యని. ఎవరి

ప్రపంచ ప్రఖ్యాత మద్రాసు నశ్యం

నాణ్యతయే దాని ఘనత

ఒకసారి కొంటే తిరిగి వదలిపెట్టరు

నశ్యములలో ఉత్తమమైనది పట్నం నశ్యమే కాని అత్యుత్తమమైనది, అందరూ కోరునది, కారం, నాణ్యత, సువాసన గలది. అప్పాదురై నశ్యమే

అ. అప్పాదురై ముదలియార్ & సన్

ఆచారప్పన్ వీధి, పోస్టుబాక్సు నెం. 189, మద్రాసు-1.

శకునాలవార చూసుకుంటే అదీ తేలిపోయింది. పెద్దమనిషి కట్టుబట్టలతో పెట్టెలో కెక్కాడని.

ప్రక్క స్టేషను వచ్చింది కాని పెద్దమనిషి రాలేదు. రైలు దిగి ఎక్కడని వెతకటం? అసలు నిద్రపోలులోనే పలాయనం చేశాడేమో!

ఒక్కొక్కటే ఆలోచించుకొంటుంటే గోపీకి అర్థమయింది పెద్దమనిషి చూపులలో వున్న అంతరార్థం. అందుకోసమే కాబోలు తనతో పరిచయం చేసుకొన్నాడు. జానకి తెట్రైనులోకి వెళ్ళగానే, ఆ అవకాశాన్ని యిలా సద్వినియోగం చేసుకొన్నాడో ఇప్పుడర్థమయింది గోపీకి. జానకి వుంటే చూస్తూ మరచెంబు పరాయివాడికి అప్పగించి ఊరుకుంటుందా? అందుకే కాబోలు ఆమె లేకుండా చూసి అడిగాడు

తనయినా మరచెంబు వేడినీళ్లు తేవటానికనగానే, వేడినీళ్లెందుకో, ఎవరికో అడగకుండా యివ్వటం తన బుద్ధి తక్కువ గాదూ? కట్టుగుడ్డలతో రైలులో ఎక్కినవాడికి వేడినీళ్లెందుకు మరచెంబుకోసం కాబోలే!

రైలులో పట్టపగలు అంతమంది జనంలో తను మోసపోవటం, తను బయలుదేరిన వేళా విశేషమేమోనని గోపీకి తట్టి అనుమానం తగిలింది

అందుకుతోడు తన భార్య జానకి ఎత్తిపొడుపులతో మనిషి క్రుంగిపోయినాడు.

“నే చెప్తే విన్నారూ? చక్కగా తిరిగి ఇంటికి పోతే ఇంత అవస్థ పడేవాళ్ళం కాదుగా? అప్పుడు రెండు వర్జ్యం, వారం మీకు పట్టింపులేదుగా మాకేగాని. అయినా పోయినా మా మరచెంబేగదూ పోయింది” అని జానకి హేళన చేసింది గోపీని.

రైలు తెనాలి చేరేటప్పటికి సరిగా పన్నెండు గంటలయింది. ఒకటే వాన. రైలు దిగి స్టేషనులోకి వెళ్లేటప్పటికే సగం తడిశారిద్దరూ. కూలీ దొరికేటప్పటికి బ్రహ్మప్రళయమైంది. ఎలాగో సామాను బయటికి మోయిస్తే, జట్కావాడు రూపాయిన్నరయిస్తేగాని బండికట్టనన్నాడు. మామూలుగా అర్ధరూపాయతో పోయేదానికి ‘బ్రతుకు జీవుడా’ అని రూపాయిన్నర అర్పించుకొని ఎలాగయితేనేం గోపీ ఇల్లు చేరాడు.

ఏదో పెద్దవాళ్లు చెప్పారు ఇకనుంచీ వారం, వర్జ్యం చూడకుండా ప్రయాణం చేయకూడదు. అనుకొన్నాడు గోపీ కాని యింటికి చేరిన మరునాడే తన అభిప్రాయం మార్చుకోవాల్సి వచ్చింది తన కుటుంబ పురోహితుని దగ్గర కెళ్లి క్రితంరోజు సాయంకాలం మూడు గంటలకు వర్జ్యముందో లేదో ప్రయాణానికి మంచిదవునో కాదో చూడమన్నాడు.

పురోహితుడు సుబ్బావధాన్లుగారు పంచాంగం విప్పి క్రితం రోజు సాయంకాలం మూడు గంటలకు ముహూర్తం ఎలా ఉందో చూసేడు. అతను చెప్పిన విషయం.

“ప్రయాణ ముహూర్తము చాలా దివ్యంగా వుందండి. తిథి చక్కగా వుంది. ప్రయాణాని కనుకూలమయినది. వర్జ్యము మూడు గంటల కసలు లేదు. రాత్రి ఏడు గంటలకు ప్రారంభం. అందుకనే మీరు నిన్న సాయంకాలం మూడు గంటలకు బయలుదేరిన వేళా విశేషం వల్ల నిర్విఘ్నంగా ఇంటికి చేరుకున్నారు.”

గోపి ఆశ్చర్యానికంతులేదు. మరి తన మామగారు పంచాంగం చూసి ప్రయాణ ముహూర్తంలో దోషముంది అని చెప్పేరే! మరచెంబు పోవటం తను ప్రయాణంలో నానా అవస్థపడటం ఆ ముహూర్త ప్రభావం అనుకొన్నానే! ఆయన ఎవరి పంచాంగం చూసి చెప్పాడో? మరి ఇప్పుడు తన పురోహితుడు చూసిన పంచాంగకర్త సుబ్బావధాన్లుగారు ప్రయాణ ముహూర్తం దివ్యంగా ఉందన్నారే? ఏమిటిది?

చివరకు గోపీ “ఇది బయలుదేరిన వేళా విశేషం వల్లగాదు అందరూ ఎప్పుడో ఒకప్పుడు అడపా దడపా ప్రయాణాలలో ఇలాంటి అవస్థలకు గురి కావలసిందే నన్న” నిశ్చయానికి వచ్చాడు.

రెక్సోనాయొక్క ధర
తిరిగి తగ్గింపబడినది!

రెక్సోనా సబ్బును తయారుచేయువారు రెక్సోనాయొక్క ధర ఇంక తగ్గింపబడినదని తెలుపుటకు సంతసించుచున్నారు. ఇప్పుడు మీరు ఒక రెక్సోనా బిళ్లకు ఆరు అణాలు మాత్రమే ఇస్తారు. (స్థానిక సుంకములేవైనా యున్నచో ఈ ధరతో చేర్చుకొనవలెను). దాని రకములో ఏమియు మార్పులేదు.



‘కేడిల్’తో గూడిన సబ్బు ఇది ఒక్కటే

6 అణాలకే ఇప్పుడు దొరకును

(స్థానిక సుంకములేవైనాయున్నచో దీనితో చేర్చుకొనవలెను)

RP. 98-X28 TL   రెక్సోనా ప్రొప్రయిటరీ లిమిటెడ్‌వారికై ఇండియాలో తయారుచేయబడినది